పత్తి రైతుపై ఆంక్షల కత్తి!

- తేమశాతం పేర సీసీఐ కొర్రీలు
- క్వింటాల్ నుంచి రెండు క్వింటాళ్ల కోత
- కొనుగోలు కేంద్రంలో దళారులదే హవా
- ఇబ్బందులు పడుతున్న రైతులు

చింతపల్లి : గ్రామీణ ప్రాంతాల రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో దళారుల హవా కొనసాగుతుంది. చింతపల్లి మండలంలోని పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించేందుకు వెళ్లిన రైతులకు దళార్ల బెడద తప్పడం లేదు. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా సీసీఐ అధికారులు, పత్తి మిల్లుల యాజమాన్యం తేమ శాతం పేరుతో రైతుల నుంచి పత్తిని విక్రయించకుండా రోజుల తరబడి కేంద్రాల వద్ద పడికాపులు కాస్తున్నారు. చివరకు మిల్లు యాజమాన్యం కోతల పేరుతో ఒక్కొక్క రైతు వద్ద నుంచి క్వింటాల్ నుంచి రెండు క్వింటాళ్ల వరకు కోత విధించి చివరకు కొనుగోలు చేస్తున్నారు.

50వేల క్వింటాళ్ల పత్తి కొనుగోలు

మండలంలో పత్తి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాల్లో అవకతవకలు, దళారులు, అధికారుల మోసాలు రైతుల పాలిట శాపంగా మారాయి. కనీస మద్దతు ధర క్వింటా .7512 నుంచి రూ. 7124 ఉండగా ఈ ధర సీసీఐ కేంద్రాల్లో లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు 542 మంది రైతుల నుంచి రెండు లక్షల 50 వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. సీసీఐ అధికారులు స్పిన్నింగ్ మిల్లు యజమానులు కుమ్మక్కై తేమ, నాణ్యత వంటి కొర్రీలతు పెడుతూ కోతలు



చింతపల్లి సీసీఐ కొనుగోలు కేంద్రంలో నిలిచి ఉన్న వాహనాలు

విధిస్తున్నారంటూ రైతులు ఆరోపిస్తున్నారు. కేంద్రాలకు వద్దకు పత్తితో వచ్చిన రైతులను తాము అధికారులతో మాట్లాడి కొనిపిస్తామంటూ మభ్య పెడుతున్నారని పేర్కొంటున్నారు. పత్తిని త్వరగా కొనుగోలు చేయకుండా మధ్య దళారులు, అధికారులు కుమ్మక్కైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరుసటి రోజు వచ్చి కటింగ్ కమిషన్ .. అంటూ ఒత్తిడి చేస్తున్నారు. దీంతో పండించిన పత్తి అమ్ముకునేందుకు రైతు అష్టకష్టాలు పడాల్సి వస్తుంది.

నిబంధనల పేరుతో ఇలా..

వింజమూరు గ్రామానికి చెందిన ఓ రైతు తన ట్రాక్టర్లో పత్తి తీసుకొని నాలుగు రోజుల క్రితం ఓ సీసీఐ కేంద్రానికి వెళ్లారు. మొదటి రోజు నాణ్యత లేదని తిరస్కరించారు. ఆ రైతు మిల్లు యజమానిని సంప్రదించి మట్లాడగా క్వింటాల్ నర కోతకు ఒప్పందం చేసుకున్నాడు. మరుసటి రోజు ఆమోదం ప్రకారం .వాహనాన్ని తూకం చేయగా.. ఆన్‌లోడ్‌తో వాహనాన్ని తూకం చేసే సమయంలో క్వింటాల్ నర బరువుకు ముగ్గురు వ్యక్తులను వాహనంలోకి ఎక్కించి తూకం వేయించినట్లు బాధిత రైతు వాపోయాడు. 38000 కిలోలు మాత్రమే తమ పేర నమోదు చేసినట్లు రైతు తెలిపారు. మరో రైతు నుంచి క్వింటా పత్తి కోత విధించారు. ఇలా కోత విధించిన పత్తికి వచ్చే డబ్బులను అధికారులు, యజమానులు పంచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అవకతవకలను అరికట్టాలని రైతులు కోరు తున్నారు.

కోతలు విధిస్తున్నారు



మండలంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తిని తీసుకువెళ్తే కోతలు విధిస్తున్నారు. పత్తి బాగోలేదని సాకుతో మూడు రోజుల నుండి నాలుగు రోజుల వరకు కొనుగోలు కేంద్రం వద్ద పడికాపులు కాయాల్సిన పరిస్థితి వచ్చింది. అధికారులను అడిగితే మేము చేసేది లేదని తేల్చి చెబుతున్నారు. కోత విధించి చివరకు కొనుగోలు చేస్తున్నారు.

– కదారి జంగయ్య, రైతు చింతపల్లి

దళారుల పత్తి కొంటున్నారు



ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో దళారులదే హమా కొనసాగుతుంది. సీసీఐ, కాటన్ మిల్ యాజమాన్యంతో కుమ్మక్కై రైతుల పత్తులను కొనుగోలు చేయకుండా డీసీఎం వాహనాలలో దళారులు కొనుక్కోవచ్చిన పత్తిని కొంటున్నారు. నాలుగైదు రోజులు పడిగాపులు కాసినా పత్తిని కొనడం లేదు. చివరకు క్వింటాల్ కు ఇంత అని పత్తిని కోత విధించి కొనుగోలు చేస్తున్నారు.

– హనుమయ్య, రైతు, చింతపల్లి

లిఫ్ట్ పనులు త్వరగా పూర్తిచేయాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలో పనులు మధ్యలో నిలిచిపోయిన కొండ్రపోల్ – కేశవాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఇరిగేషన్ అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. సోమవారం లిఫ్ట్ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. మూడేళ్లు అవుతన్న నష్టపోయిన రైతులకు ఎందుకు నష్టపరిహారం అందించలేదని కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లుల విషయంలో ఏమైనా ఆలస్యమైతే సంబంధిత ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడుతానని, ఈ పరిస్థితుల్లో ఆపకూడదని, సంవత్సరంలోపు ప్రాజెక్టు పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు ఎంత వరకు పూర్తయ్యాయి. ఇంకా ఎంత మిగిలి ఉందన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



కొండ్రపోల్ - కేశవాపురం లిఫ్ట్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఖో ఖో క్రీడాకారిణికి ఎమ్మెల్యే అభినందన

జాతీయ స్థాయి జూనియర్స్ ఖోఖో పోటీల్లో తెలంగాణ రాష్ట్ర ఖోఖో జట్టు కెప్టెన్‌గా దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నూకల వైశాలిని ఎంపికై ప్రతిభ చాటింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం క్రీడాకారిణి వైశాలిని పట్టణంలోని తన కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి మిర్యాలగూడ నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. క్రీడాకారిణి వైశాలికి తనవంతుగా సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. అదేవిధంగా ఖోఖో జిల్లా నూకల నాగేశ్వర్‌రావును అభినందించారు.మీ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి ఉన్నారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్, డీఎస్పీ

మిర్యాలగూడ : రాష్ట్ర వ్యాప్తంగా హాస్టళ్లలో భోజనం వికటించి అస్వస్థతకు గురికావడంతో ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో సోమవారం పట్టణంలోని మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజులు సందర్శించారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని, కూరగాయలను పరిశీలించి, విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయని, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, మెనూ పాటిస్తున్నారా అనే విషయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్‌హరిబాబు, సీఐకరుణాకర్ ఉన్నారు.



భోజనాన్ని తనిఖీ చేస్తున్న సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు

క్లుప్తంగా

8న సైన్స్ టాలెంట్ టెస్ట్

అడవిదేవులపల్లి : ప్రముఖ శాస్త్రవేత్త అల్లం కిరణ్‌కుమార్ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ లోటస్ స్కూల్‌లో అల్లంకిరణ్ మెమొరీయల్ ట్రస్ట్ వ్యవస్థాకులు ఈ నెల 8న సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ స్థాయిలో టాలెంట్, వ్యాసరచన పోటీలు జరిగే ఈ పోటీలలో అల్లం కిరణ్ మోమోరీయల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. టాలెంట్ టెస్ట్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 13వ తేదిన విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందని, 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

మదారిగూడెం వాసికి డాక్టరేట్



ఆవుల శ్రీనివాస్ యాదవ్

హాలియా : అనుముల మండలంలోని మాదారిగూడెం గ్రామానికి చెందిన ఆవుల శ్రీనివాస్ యాదవ్ డాక్టరేట్ పొందారు. అసోసియేట్ ప్రొఫెసర్ కె దీప్లా పర్యవేక్షణలో 'కంపరేటివ్ ఎనాలసిస్ ఆఫ్ సెలెక్టెడ్ మోటార్ ఫిట్నెస్ అండ్ ఫిజియోలాజికల్ వేరియబుల్స్ అమోంగ్ హైస్కూల్ కోకో అండ్ కబడ్డీ ప్లేయర్స్ ఆఫ్ సెంట్రల్ తెలంగాణ' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. వ్యాయామ విద్యలో పీహెచ్‌డీ పూర్తి చేసినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించిందని తెలి పారు. తన పరిశోధనకు సహకరించిన అధ్యాపకులకు ఆవుల శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దవూర : మండలంలోని 33/11 కేవీ పులిచర్ల సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ దాసయ్య సోమవారం తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో ఈ సబ్ స్టేషన్ పరిధిలోని పులిచర్ల, ఊట్లపల్లి, గేమ్యానాయక్‌తండా, కోమటికుంటతండా, బాసోనిబావితండా, కంసానిగూడెం, గడ్డమీదితండా, యల్లాపురం, పెద్దగట్టు, బూడిదగట్టు, జక్కలోనిబావి, బాణాలకుంట, జగ్రాంతండా గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు తెలిపారు. గృహ, వాణిజ్య వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గుర్రంపోడు : మండలంలోని 34 మంది లబ్ధిదారులకు 34 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కులను తహసీల్దార్ కిరణ్‌కుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకం పేద ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సూదిని జగదీశ్వర్ రెడ్డి, జాల చినసత్తయ్య యాదవ్, షేక్ సయ్యద్‌మియా, లాలయ్య, మేడి వెంకన్న, మదార్‌షా, భాస్కర్ రెడ్డి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయ సంఘం కమిటీ ఎన్నిక

త్రిపురారం : గిరిజన ఉపాధ్యాయ సంఘం మండల కమిటీని ఆ సంఘం సమావేశంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గిరిజన ఉపాధ్యా సంఘం త్రిపురారం మండల అధ్యక్షుడిగా పానుగోతు కపూర నాయక్, ప్రధాన కార్యదర్శి దరావత్ కిరణ్, ఉపాధ్యాక్షులుగా సరోజా, రామా నాయక్, కోశాధికారిగా మోతీలాల్ నాయక్, గౌరవ సలహదారుగా త్రిపురారం ఎంఈఓ రమావత్ రవి నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మూడ్ తిరుపతినాయక్, బాషా నాయక్‌లు నూతన కమిటీని ప్రకటించి నియాకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్, సక్రు నాయక్, దశరథ, వాసు, హరి, వెవెంకట్రాం, హనుమ, లలిత, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని ధర్నా



మాట్లాడుతున్న నర్సింహ

దేవరకొండ : ప్రభుత్వ పాఠశాలల్లో అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ అన్నారు.సోమవారం దేవరకొండ మండలం తాటికోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను ఉన్నతాధికారులు అక్రమ పద్ధతిలో డిప్యూటేషన్ పేరుతో వేరే చోటుకి పంపడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ంలో పబ్బు సైదులుగౌడ్, జూలూరి బాలనారి, రామకృష్ణ, ధనరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



మహిళా సంఘాల సభ్యులకు చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్త్రీనిధి, బ్యాంక్ లింకేజీ, వడ్డీలేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి పథకాల ద్వారా అయా సంఘాలకు రూ.140కోట్ల విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదేనన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల్లోని మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మఇళ్లను మహిళల పేరిట మంజూరు చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పాతరేసిందని, సీఎం సచివాలయానికి కూడా రాకుండా నియంతపాలన కొనసాగించారని ఆరోపించారు. వైఎస్సార్ హయాంలో లక్షల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన ప్రాజెక్టులకు పురుడుపోసి జిల్లాను సస్యశ్యామలం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, ఆర్డీఓ రమణారెడ్డి, మార్కెట్ చైర్మన్ జమునామాధవరెడ్డి, అలివేలు సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నర్సింహ, ఎంపీ సిరాజ్‌ఖాన్, వెంకటయ్య, శ్రీశైలంయాదవ్, వేణుధర్‌రెడ్డి, సురేష్‌గౌడ్, రేఖశ్రీధర్‌రెడ్డి, భవాని, పార్వతి, వెంకటేశ్వరరావు, ఆయా మండలాల అధికారులు ఉన్నారు.

ప్రభుత్వ భూముల పరిశీలన

చందంపేట : నక్కలగండి ప్రాజెక్టులో భాగంగా అటవీ శాఖ పరిధిలోని భూములను కోల్పోతుండడంతో తిరిగి ప్రభుత్వ భూమిని అటవీ శాఖకు అప్పగించాల్సి ఉంది. ఈ మేరకు సోమవారం దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డితో కలిసి డీఎఫ్‌వో రాజశేఖర్ చందంపేట మండల పరిధిలోని నక్కలగండి సమీప ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఇదిలా ఉంటే నక్కలగండి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా 185 హెక్టార్ల అటవీ శాఖ పరిధిలోని భూములు ముంపునకు గురవుతున్నట్లు అధికారులు నిర్ధారించారు. ముర్పునూతల, గాగిళ్లాపురం, తిమ్మాపురం గ్రామాల పరిధిలోని రెవెన్యూ భూములను అటవీ శాఖ అధికారులకు అప్పజెప్పేందుకు అధికారులు గతంలో సర్వే చేశారు. తాజాగా ఈ భూములను డీఎఫ్ఓ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన వెంట చందంపేట తహసీల్దార్ శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ డీఈ చక్రపాణి, ఎఫ్‌డీఓ సంగీత, ఏఈఈలు మహేంద్ర, శ్రీవాణి, ప్రమీల, ఎఫ్ఆర్‌వో హష్మీ, ఫారెస్ట్ అధికారులు శ్రీదేవి తదితరులున్నారు.



ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న ఆర్డీఓ, డీఎఫ్ఓ

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి



ఐఐటీకి ఎంపికైన విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లను అందజేస్తున్న తరి రాములు

పెద్దవూర: ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని పెట్టాలని ఎంఈఓ తరి రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను, వంటగది, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులతో మాట కలిపి వారితోకలిసి భోజనం చేసి మాట్లాడారు. ఆయన వెంట కేజీబీవీ ప్రత్యేక అధికారిణి జ్యోత్స్న, ఉపాధ్యాయులు ఉన్నారు.

సులభ రీతిలో బోధించాలి

పెద్దవూర : విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభ రీతిలో బోధించే విధంగా చూడాలని ఎంఈఓ తరి రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, లెక్కలు చేయడం నేర్పించాలని సూచించారు. సిలబస్‌ను సైతం సకాలంలో పూర్తయ్యేలా చూడాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా సమయ పాలన పాటించాలన్నారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు ఝాన్సీ, శ్రీనివాస్, నారాయణరెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌ల అందజేత

పెద్దవూర: మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో చదివి ఐఐటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో సీటు సాధించిన పవన్, శివాజీలకు సోమవారం మండల విద్యాధికారి తరి రాములు ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. వీరికి గిరిజన సంక్షేమ శాఖ ల్యాప్‌ట్యాప్‌లను అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగ్తా భూక్య, వైస్ ప్రిన్సిపల్ మధుసూదన్, వార్డెన్ పరుశురాం పాల్గొన్నారు.

చందంపేట : ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల కోసం చేసే వంటలకాల విషయంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చందంపేట తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. సోమవారం చందంపేట మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన వంటలను పరిశీలించి మాట్లాడుతూ వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంటలను నాణ్యతతో వండాలని పలు సూచనలు చేశారు. ఆయన వెంట వార్డెన్ రమణమూర్తి, సిబ్బంది ఉన్నారు.

వ్యాసరచన పోటీల్లో రాష్ట్ర స్థాయికి విద్యార్థుల ఎంపిక

గుర్రంపోడు : ప్రజాపాలన- ప్రజావిజయోత్సవాల్లో భాగంగా రిన్యువాలబుల్ ఎనర్జీ సోర్స్ అనే అంశంపై జిల్లా స్థాయిలో గత నెల 30న నిర్వహించిన పోటీల్లో పాల్వాయి జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని మల్లోజు అక్షయ మొదటి బహుమతి పొంది రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైంది. ఈ నెల 3న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో పాల్గొననుంది. అక్షయను సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎం. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.



గుర్రంపోడు : విద్యార్థిని అక్షయను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

హాలియా : పట్టణంలోని ఆక్షాంక్ష హైస్కూల్‌కు చెందిన విద్యార్థి మహమ్మద్ ఇలియాస్ రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావిజయోత్సవాల సందర్భంగా గత నెల 30వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించిన పాఠశాలల స్థాయి జిల్లా వ్యాసరచన పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి మహమ్మద్ ఇలియాస్ పాల్గొని చక్కటి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 3న హైదరాబాద్‌లోని ఎస్సీఆర్టీ క్యాంపస్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ఇలియాస్‌ను పాఠశాల డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ప్రిన్సిపాల్ రవీందర్ అభినందించారు.



మహమ్మద్ ఇలియాస్

వాయు కాలుష్యంపై విద్యార్థులకు అవగాహన

చింతపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా బాలికల విద్యాలయంలో సోమవారం జాతీయ వాయు కాలుష్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ శ్రీదేవి ముఖ్యఅ తిథిగా హాజరై మాట్లాడుతూ. వాయు కాలుష్యంపై జాగ్రత్తలు వహించాలని విద్యార్థులకు సూచించారు. పెరుగుతున్న వాయు కాలుష్యం కారణంగా జరిగే ముప్పుపై విద్యార్థి దశ నుండే కాలుష్య నివారణకు శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం లక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వాసవీతో పాటు ఆరోగ్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఉషారాణి ఆధ్వర్యంలో సోమవారం వాయు కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాయు కాలుష్యం వల్ల కలిగే అనార్థాలను విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వర్ రావు, సీహెచ్ఓ సుగుణబాయి, సూపర్‌వైజర్ రాణి, హెల్త్ అసిస్టెంట్ రవి, లలిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చింతపల్లి : మాట్లాడుతున్న మండల వైద్యాధికారి


గెస్ట్ టీచర్ల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని కస్తూ రిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న గెస్ట్ టీచర్ల పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని ఆ విద్యాలయం ఎస్ఓ నాగలక్ష్మి సోమవారం విలేకరులకు తెలిపారు. ఫిజికల్ సైన్స్ సీఆర్‌టీ పోస్టు ఖాళీగా ఉందని, మెరిట్ ఆధారంగా ఎంపిక చేసుకోనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

చందంపేట : మండల కేంద్రంలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్ఓ కవిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణితం , ఆంగ్లం పోస్టులకు సంబంధించి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లోగా దరఖాస్తులను పాఠశాలలో సమర్పించాలని సూచించారు.

క్రీడా సామగ్రి పంపిణీ అభినందనీయం

గుర్రంపోడు : లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గెలాక్సీ ఆధ్వర్యంలో లయన్స్ జిల్లా చైర్‌పర్సన్ మదన్‌మోహన్ ఆర్థిక సాయంతో స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయడం అభినందనీయమని పీఎంజేఎఫ్ లయన్ జిల్లా వైస్ గవర్నర్ కె. వి, ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కొప్పోలు జెడ్పీహెచ్ఎస్‌లో స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు బాల్యం నుంచే సేవా గుణాలను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు, మత్తు పదార్థాలకు అలవాటుపడి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. లయన్స్ క్లబ్‌లు ప్రపంచవ్యాప్తంగా పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్నాయన్నారు. మండల విద్యాధికారి నోముల యాదగిరి మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలకు దాతలు, లయన్స్‌క్లబ్ సేవా సంస్థల సహకారం అభినందనీయమన్నారు. ఈ ఆ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ కోడె సతీష్‌కుమార్, రీజినల్ చైర్‌పర్సన్ ప్రమోద్‌కుమార్, జోనల్ చైర్‌పర్సన్ పాపిరెడ్డి, క్లబ్ చైర్మన్ మారెడ్డి వెంకట్ రెడ్డి, కోఆర్డినేట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, లయన్ వెంకన్న, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, హెచ్‌ఎం యాదగిరి, టీచర్లు వెంకటేశ్వర్లు, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



క్రీడా సామగ్రి అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



కొండమల్లేపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న సొసైటీ సభ్యులు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని డీఎం కుంట గ్రామానికి చెందిన ఏకుల ప్రసాద్ ఇటీవల చెట్టుపై నుంచి పడి గాయాల పాలై అయ్యాడు. కొద్ది రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కేఎంపీ హెల్పింగ్ హ్యాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సోమవారం బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15వేలను ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, జితేందర్‌యాదవ్, కూన భానుచందర్, మల్లికంటి ఆంజనేయులు, నర్ర వెంకటేష్, రమేష్, రాజు, ఆడెపు సతీస్, దండు రవి, రవి, గ్యార యాదగిరి ఉన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామానికి చెందిన చెట్టిమల్ల విక్రం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం విక్రం తల్లిదండ్రులు వెంకటమ్మ ,వెంకయ్య కుటుంబ సభ్యులను మాల మహానాడు నాయకులు పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన జిల్లా కో ఆర్డినేటర్ రాజారావు, మాలమహానాడు అధ్యక్షులు సురేష్, నియోజకవర్గం అధ్యక్షులు చంద్రమౌళి, సైదులు, అడ్వకేట్ సురేష్, వెంకటయ్య, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

టీఎంటీయూ సభ్యత్వ నమోదు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని దుగ్యాల ఆదర్శ పాఠశాలలో సోమవారం టీఎంటీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీఎంటీయూ జిల్లా అధ్యక్షుడు విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎంటీయూ ముందుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనయ్య, ఉపాధ్యాయులు సరిత, అల్తాఫ్ హుస్సేన్, సునాత, సురేష్, గణేష్ ఉన్నారు.

హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

మిర్యాలగూడ అర్బన్ : హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై యువతకు అవగాహన ఉ ండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీని వాస్ అన్నారు. సోమవారం ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ జి.స్వామి, ఈ మధుకర్‌లతో పాటు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిపల్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంటును విడుదల చేయాలని కోరుతూ సోమవారం నల్లగొండలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేష్ ఆధ్వర్యంలో వినతి ప్రతం అందజేశారు. నాణ్యమైన విద్యా కావాలంటే ప్రభుత్వం పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయంబర్స్‌మెంటును విడుదల చేయాలన్నారు.

ఇటుక బట్టీలు తొలగించాలి

చింతపల్లి : మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామానికి సమీపంలో ఉన్న సుమారు 200ఎకరాల్లో ఇటుక బట్టీలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని సోమవారం గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కోడిదల శీను,శివ, శ్రీను, గిరి, నల్ల శ్రీకాంత్, నల్ల ఆంజనేయులు, నల్ల కాశయ్య, నల్ల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పుల్లారెడ్డికి నివాళి

త్రిపురారం : మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన నిడమనూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తండ్రి బుసిరెడ్డి పుల్లారెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. దీంతో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం పుల్లారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బిట్టు రవి, అమరేందర్ రెడ్డిలు పుల్లారెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంను కలిసిన టీఎంయూ నేతలు

మిర్యాలగూడ టౌన్ : బదిలీపై వెళ్లుతున్న ఆర్టీసీ ఆర్ఎం రాజశేఖర్‌ను సోమవారం టీఎంయూ రీజినల్ కార్యదర్శి గోపనబోయిన శ్రీనివాస్‌తో పాటు మిర్యాలగూడ డిపో టీఎంయూ నేతలు శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా బాధ్యతలను స్వీకరించిన ఆర్ఎం జానీరెడ్డిని కలిసి బుక్కెలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమం టీఎంయూ డిపో సెక్రటరీ జి ప్రభాకర్, బి. జంగమయ్యా, వలిశెట్టి సత్యనారాయణ, సైదులు,,కడియం రమేష్ తదితరులున్నారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా సతీష్‌కుమార్

హాలియా : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా అనుముల గ్రామానికి చెందిన తెలంగాణ సత్యం అలియాస్ సతీష్‌కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సోమవారం సతీష్‌కుమార్ (తెలంగాణ సత్యం)కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

పెద్దవూర : ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల నూతన కమిటీలను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా జిల్లా పవన్‌మాదిగ, ఉపాధ్యక్షుడిగా చాట్ల శ్రీను, కార్యదర్శిగా పంగ పరమేష్, ప్రధాన కార్యదర్శిగా ఊరె ప్రభాకర్, ఎంఎస్పీ మండల నూతన మండల అధ్యక్షుడిగా కుక్కమూడి ముత్యాలుమాదిగ, అధికార ప్రతినిధి తరి వెంకన్న, ప్రధాన కార్యదర్శి తరి ఏసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గురుకులాలను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలను సంక్షోభంలోకి నెట్టిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వామి యాదవ్, వేముల రాజు అన్నారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం కొండభీమనపల్లి బీసీ బాలుర గురుకుల పాఠశాల, మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, నాగార్జున, శ్రీను, మిథున్, లక్ష్మణ్, మధు, వెంకటేష్, వెంకట్, బాబా పాల్గొన్నారు.